

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



సోమవారం 1 జూన్ 2026 పేజీలు : 10



## దుర్గమ్మ నిలువ నిడలేదు తల్లి



ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

భక్తుల మోర ఆలకించిదేవరు....

ఆర్టీసీ స్పందిస్తుందా....

## అనుమతులను ఉల్లంఘించి అక్రమ నల్లమట్టి తవ్వకాలు



మండలంలోని కొండాపూర్ పెద్ద చెరువు నుంచి నల్లమట్టి తరలింపు వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. రైతుల పొలాలకు చేరాల్సిన నల్లమట్టిని వ్యాపార అవసరాల కోసం ఇటుక బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతుల పేరుతో జరుగుతున్న ఈ వ్యవహారంలో స్థానిక నాయకులు, వ్యాపారస్తులకు అవకాశం లేకుండా బయటి ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

## టోల్ ప్లాజా వద్ద రోడ్డుపై పండ్లు అమ్మకాలతో ట్రాఫిక్ జామ్



టోల్ ప్లాజా అధికార నిర్లక్ష్యంతోనే ట్రాఫిక్ జామ్ కావడంతో పలు వాహనదారులకు ఇబ్బందులు మార్కెట్ కమిటీ యాడ్ ఉన్న లేనట్లుగా నిరుపయోగంగా మారింది ఏం లే తర్వాత మార్కెట్ కమిటీ ఏర్పాటు అయినా రోడ్లపై మార్కెట్ యార్డులు నడుస్తున్నాయి



# పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ముస్లాపూర్ విద్యార్థులు బాసరా ఐఐఐ టి కీ ఎంపిక









**అల్లాదుర్గం మే 31 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం... మండలంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ముస్లాపూర్ పాఠశాలకు చెందిన 7 మంది విద్యార్థులు బాసరా IIIT లో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని హెచ్ఎం రమేష్ అన్నారు.. సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులు 1. నేహా 2. నందు 3. దుర్గప్రసాద్ 4. భువనేశ్వరి 5. సాయికుమార్ 6. నవప్రసన్న 7. అంజయ్య ను అభినం దించారు. వారి కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ విజయం సాధ్యమైం దని,భవిష్యత్తులో కూడా ఉన్నత లక్ష్యాలను సాధించి పాఠశాలకు, తల్లిదం డ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాం క్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా విద్యార్థులను ప్రశంసిస్తూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.. ఈ విజయం పాఠశాలలోచదువుతున్న ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యా యులు పేర్కొన్నారు. విద్యార్థుల ఈ అద్భుత విజయంపై అధికారులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సాంకేతిక నైపుణ్యాలే విద్యార్థుల ప్రగతికి సోపానాలు




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మారుతున్న కాలానికి అనుగుణంగా కృత్రిమ మేధస్సు, డిజిటల్ అభ్యాసన సాంకేతికత భవిష్యత్తు విద్యావిధానానికి దిక్సూచిగా మారను న్నాయని బీవీఆర్ఐటీ విద్యాసంస్థల అధినే తలు స్పష్టం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వ సంయుక్త సహకారంతో నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన కృత్రిమ మేధస్సు–డిజిటల్ అభ్యాసన ఐదు రోజుల ప్రత్యేక శిక్షణా సదస్సు ఆదివారం ముగిసిం ది. విద్యాసంస్థల సంచాలకులు డా.కే. లక్ష్మీ ప్రసాద్, ఆచార్యులు మాట్లాడుతూ.. విద్యా ర్థులు పాఠశాల స్థాయి నుంచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వి నియోగం చేసుకుంటూ నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో విషయ నిపుణులుగా వ్యవహరించిన సాయికిరణ్, చంద్రకళలు కృత్రిమ మేధస్సు యొక్క ప్రాధాన్యతను, నిత్యజీ వితంలో వాటి ఉపయోగాలను విద్యా ర్థులకు ప్రయోగాత్మకంగా వివరిం చారు. ముగింపు వేడుకల్లో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

## సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులకు తరలింపు:

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలి65,116 మంది రైతుల నుండి3,11,238.640ధాన్యం కొనుగోలు 47,463 మంది రైతులకు 512.87 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ 40 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 31 :** రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు నిర్వహణపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు వరకు 65,116 మంది రైతుల నుండి 3,11,238.640 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని 47,463 మంది రైతులకు 512.87 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 40 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తిచేసి ముగించడం జరిగిందని వివరించా రు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నట్లు కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించేలా. పటిష్ట చర్యలు తీసు కుంటున్నట్లు రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ద్వారా ముందుకు పోతున్నా మన్నారు... రైతులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలనీ స్పష్టం చేశారు. తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్య పెంచుకుని కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు.

## తీరని సంతాన వేదన.. మహిళ బలవన్మరణం

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పెళ్లయి ఇన్నేళ్లయినా పిల్లలు కలగలేదనే ఆవేదన ఓ మహిళను బలవన్మరణానికి పురిగొల్పింది. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్ట ఊర్మిళ (48) గత కొంతకాలంగా సంతానం లేదనే తీవ్ర మానసిక క్షోభతో బాధపడుతోంది. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం చేనుకు వెళ్తానని ఇంటి నుంచి వెళ్లిన ఆమె, గ్రామ సమీపంలోని ఊరకుంటలో దూకి తనువు చాలించింది. సాయంత్రం కుంటలో శవం తేలుతుండటాన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. భార్య మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని భర్త కట్ట రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# టోల్ ప్లాజా వద్ద రోడ్డుపై పండ్లు అమ్మకాలతో ట్రాఫిక్ జామ్

**టోల్ ప్లాజా అధికార నిర్లక్ష్యంతోనే ట్రాఫిక్ జామ్ కావడంతో పలు వాహనదారులకు ఇబ్బందులు మార్కెట్ కమిటీ యాడ్ ఉన్న లేనట్లుగా నిరుపయోగంగా మారింది ఏం లే తర్వాత మార్కెట్ కమిటీ ఏర్పాటు అయినా రోడ్లపై మార్కెట్ యార్డులు నడుస్తున్నాయి**







**మనోహరాబాద్, మే 31 (ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిపై పండ్ల అమ్మకాలతో విపరీతమైన ట్రాఫిక్ జామ్ కావడంతో పలు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం కావడంతో నిజామాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న భారీ వాహనాలు ట్రాఫిక్ గా జామ పలు వాహన లోకల్ వారికి ఇబ్బందులు కలిగిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా నిత్యం మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిపై వాహనదారులకు తప్పని తిప్పలు పట్టించుకోని నాధుడే కరువైయాడని పలువురు వాపోతున్నారు. ఇలా రోజురోజు రోడ్డుపై పండ్ల అమ్మకాలు చేస్తూ ట్రాఫిక్ జామ్ చేస్తున్నారని అయినా టోల్ ప్లాజా అధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉండి ఇప్పుడు చైర్మన్ ఎన్నికైన తర్వాత మార్కెట్ కమిటీ లో పండ్ల అమ్మకాలు జరగకుండా రోడ్లపై ఎందుకు జరుగుతున్నాయని పలు విమర్శలు చేస్తున్నారు. ఏ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికైన చిత్తశుద్ధి లేకుండా ఇలాగనే ఉంటది అని పలువురు వాపోతున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్గా ఒక రెడ్డిని ఏర్పాటు చేసినాక కూడా ఇందులో భాగంగా హిస్టారీతిలో తనదైన శైలిలో ప్రవర్తించడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ తనదైన శైలిలో తప్పుడు అగ్రికల్చర్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నిక చేశారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మనోరాబాద్ టోల్ ప్లాజా వద్ద రోడ్డుపై దుకాణాలు ఎత్తివేసి ట్రాఫిక్ నిబంధనలు ఎత్తివేయాలని పలువురు కోరుతున్నారు ఇప్పటికైనా మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డుపై దుకాణ సముదాయాలను ఎత్తివేసి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయాలని పలువురు కోరుచున్నారు. మార్కెట్ యార్డ్ లో అమ్మకాలు జరగకపోతే తన వంతు బాధ్యతగా తన అందిన కాడికి దోచుకున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు దీంట్లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ నర్సారెడ్డి భాగం పెద్దదని పలువురు వాపోతున్నారు

## మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు

కొల్చారం ఎస్ఐ అహ్మద్ మోహీనుద్దీన్



**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 31 :** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని కొల్చారం ఎస్సై అహ్మద్ మోహీనుద్దీన్ హెచ్చరించారు. ఆదివారం నాడు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జరిమానా తో పాటు శిక్ష కూడా విధించడం జరుగుతుందని హెచ్చరిం చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతు న్నట్లు గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేసి భారీ జరిమానా లు విధిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్తో పాటు అవసర మైతే జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందన్నారు. మద్యం ప్రభావంలో వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమా దంలో పడు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రత కోసం పోలీసు లు చేపడుతున్న చర్యలకు ప్రజలు సహక రించాలని ఎస్సై కోరారు.

## జూన్ 1 నుండి 30 వరకు మెదక్ జిల్లాలో సెక్షన్ 30, 30(ఎ) అమలు

**అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలు నిషేధం**

**శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు**

**పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలి : జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 31:** మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా 2026 జూన్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, తెలిపారు. ఈ కాలంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని పేర్కొన్నారు. ప్రజల లేదా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, శాంతిభద్రత లకు విఘాతం కలిగించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితు ల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణకు భంగం కలిగించే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకు లు పోలీసు శాఖ చేపడు తున్న శాంతిభద్రతల చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ బలోపేతమే లక్ష్యం..

**ప్రశిక్షణ మహా అభియాన్లో నేతల సందేశం**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 31:** మెదక్ జిల్లాలో నిర్వహించిన పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026 జిల్లా స్థాయి శిక్షణ శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అల్లజీపూర్ శ్రీనివాస్తో కలిసి మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేశ్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, కార్యకర్తల పాత్ర, ప్రజా సమస్యలపై పోరాటం తదితర అంశాలపై నాయకులు కార్యకర్తలకు మార్గనిర్దేశనం చేశారు. పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువయ్యే విధంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. శిక్షణ శిబిరంలో జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.15 లక్షల విలువ గల 30 కిలోల ఎండు గంజాయి పట్టివేత



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 31:** సంగారెడ్డి ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన తనిఖీల్లో రూ.15 లక్షల విలువ గల 30 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ శంకర్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎక్సైజ్ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నారాయణఖేడ్--వాసర్ రహదారిపై వాహనాల తనిఖీలు చేపట్టామని చెప్పారు. ఈ సందర్భంగా షేరీ తాండకు చెందిన చావాన్ ప్రభు, మున్యా నాయక్ తండాకు చెందిన రాథోడ్ పర్లాల్ అనే ఇద్దరు వ్యక్తులు బీదర్ నుంచి నారాయణఖేడ్ వైపు అక్రమంగా ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు. వారి వద్ద నుంచి సుమారు 30 కిలోల ఎండు గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం నిందితులను నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి అంతర్జాతీయ మార్కెట్ విలువ సుమారు రూ.15 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైలు అనుదీప్, హన్మంతు తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## కురుమ గొల్ల కులదైవం బీరప్ప కళ్యాణోత్సవాలు వైభవంగా ప్రారంభం.

**'పసుపు కొట్టడం' కార్యక్రమంతో.**



**కల్హేర్. 31.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం మాసన్పల్లి భీరప్ప కళ్యాణోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు కలిసి 'పసుపు కొట్టడం' కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణోత్సవాలకు శ్రీకారం చుడుతూ జరిగిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు భీరప్ప నామస్మరణలతో మారుమోగాయి. రానున్న రోజుల్లో కళ్యాణోత్సవాలను మరింత వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దేవదర్శనాన్ని చేసుకున్నారు కార్యక్రమం దాదాపు 5 రోజులు పాటు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కలిగించడం జరిగిందని ప్రతి ఒక్కరికి వేడిని తాపం నుంచి కావడానికి గుడారంలో వేయడం మంచినీటి సౌకర్యం కలిగించడం వంటి సౌకర్యాలు వాలంటీర్ల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.

# దుర్గమ్మ నిలువ నిడలేదు తల్లి





**ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి**

**భక్తుల మోర ఆలకించిదేవరు....**

**ఆర్టీసీ స్పందిస్తుందా....**

**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 31 :** ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయం కు వస్తున్న భక్తులకు నిలవ నీడ లేదు..ప్రతి నిత్యం తెలంగాణ లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకోవడానికి సూదుర ప్రాంతాలనుండి విచ్చేస్తున్న భక్తులకు బస్టాండ్ లేక ఇబ్బందులకు గురవుతున్నారు. వారంతపు సెలవులు కావడం తో భక్తులు హైదరాబాద్ తో పాటు ఆయా జిల్లాల నుండే కాకుండ మహారాష్ట్ర కర్ణాటక ల నుండి అత్యధిక సంఖ్యలో వచ్చిన భక్తులు తిరిగి ప్రయాణం చేసేందుకు ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్సు కోసం నిలువడానికి బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు చెట్ల దగ్గర, షాపుల దగ్గర తీవ్రమైన ఎండలో వేచి ఉండా ల్సిన దుస్థితి నెలకొంది . టీ జంక్షన్ వద్ద బస్సు సెంటర్ ఏర్పాటు చేసినట్లయితే ఏడుపాయల దుర్గ భవాని మాతను దర్శించుకొను టకు వస్తున్న ప్రయాణి కులకు నిలువడానికి నీడ ఉంటుందని ప్రయాణికులు, భక్తులు వాపోతున్నారు. ఇకనైనా మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయా ణికులు డిమాండ్ చేస్తున్నారు .

# పరిశుభ్రమైన గ్రామం కోసం గ్రామ ప్రజల సమిష్టి కృషి





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 31:** తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 403వ వారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పెద్దమ్మ గుడి నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి, రోడ్లపై పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. అలాగే సీసీ రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరచి గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, గ్రామాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచడమే తమ లక్ష్యమని తెలిపారు. స్వచ్ఛమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొంటూ, ప్రతి గ్రామస్తుడు పరిశుభ్రత బాధ్యతను తమదిగా భావించి సహకరించాలని కోరారు. మెకిన్ యువత మరియు పంచాయతీ పాలకవర్గం నిరంతరం గ్రామాభివృద్ధి, పరిశుభ్రత కోసం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ పరిశుభ్రతతో పాటు ప్రజల్లో అవగాహన పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు కృష్ణ, వేణు, తిరుపతి, కృష్ణ ముదిరాజు, సరితా పరమేష్, రేఖ నాగరాజు, మెకిన్ యువత, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈసెట్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ సంగారెడ్డి విద్యార్థుల ప్రతిభ







**-- రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకులు**

**సంగారెడ్డి (ప్రజా జ్యోతి) మే 30:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సంగారెడ్డి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఇఇఇ) విభాగం విద్యార్థులు ఇఇఇ--2026లో రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించి కళాశాల ఖ్యాతిని మరింత పెంచారు. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్ పరీక్షల్లో ఇఇఇ విభాగానికి చెందిన ముగ్గురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.

**ర్యాంకులు సాధించిన విద్యార్థులు:**

పుట్టి విష్ణు వర్ధన్ -- ఇఇఇ బ్రాంచ్ స్టేట్ ర్యాంక్ 16, ఇంటిగ్రేటెడ్ ర్యాంక్ 34

నక్కా సుశ్విత్ -- ఇఇఇ బ్రాంచ్ స్టేట్ ర్యాంక్ 130, ఇంటిగ్రేటెడ్ ర్యాంక్ 315

దోసవారి రోహిత్ -- ఇఇఇ బ్రాంచ్ స్టేట్ ర్యాంక్ 189, ఇంటిగ్రేటెడ్ ర్యాంక్ 519

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జానకి దేవి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలు మరియు తెలుగు మాధ్యమం నుంచి వచ్చిన విద్యార్థులకు ఇంగ్లీష్ మాధ్యమంలో పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా బోధించడం, వారి భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీసే విధంగా అధ్యాపకులు నిరంతరం కృషి చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. అలాగే ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ సి. హెచ్. విద్యాసాగర్ నాయకత్వంలో విభాగ అధ్యాపకులు ప్రత్యేక కోచింగ్, అదనపు తరగతులు, సందేహ నివృత్తి కార్యక్రమాలు, మాక్ టెస్టులు నిర్వహిస్తూ విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

**ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందంలో:**

- డాక్టర్ సి. హెచ్. విద్యాసాగర్ -- హెచ్.ఓ.డి., ఇఇఇ
- ఆర్.కె. విద్యాసాగర్ -- సీనియర్ లెక్చరర్, ఇఇఇ
- టి. మంజుల -- లెక్చరర్, ఇఇఇ
- బి. గోపాల్ రావు -- లెక్చరర్, ఇఇఇ
- జి. సదానందం -- లెక్చరర్, ఇఇఇ
- ఉమాశంకర్ -- లెక్చరర్, ఇఇఇ

వారి అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదల, విద్యార్థులపై చూపుతున్న శ్రద్ధే ఈ ఫలితాలకు కారణమని తెలిపారు. అంతేకాకుండా, ప్రతి విద్యా సంవత్సరంలో అకాడమిక్ ఫలితాల్లో కూడా ఇఇఇ విభాగం కళాశాల గౌరవాన్ని నిలబెడుతూ అత్యుత్తమ ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేస్తోందని, రాష్ట్ర స్థాయిలో చెప్పుకునే విధంగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విభాగంగా ఇఇఇ నిలిచిందని ప్రిన్సిపాల్ శ్రీమతి జానకి దేవి పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమ విజయానికి ప్రిన్సిపాల్ ప్రోత్సాహం, హెచ్.ఓ.డి. గారి మార్గదర్శకత్వం, అధ్యాపకుల నిరంతర సహకారం, ప్రత్యేక శిక్షణే ప్రధాన కారణమని తెలిపారు. ఈ సందర్భంగా వారు మొత్తం ఇఇఇ అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు విజేతలను అభినందిస్తూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సంగారెడ్డి భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.


# పంచాయతీ రికార్డులు మాయం చేసిన పంచాయతీ కార్యదర్శి.

**మునిదేవునిపల్లి పంచాయతీ రికార్డులు ఎక్కడ..**

**పంచాయతీ కార్యాలయం మాయం.**

**పంచాయతీలోనా.. అధికారుల వద్దనా.. వ్యక్తుల చేతుల్లోనా..**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మునిదేవునిపల్లి గ్రామపంచాయతీ రికార్డుల వ్యవహారం మండలంలో చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా గ్రామపంచాయతీలో జరిగిన ఆర్థిక లావాదేవీలు, అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై మాజీ, ప్రస్తుత పాలకవర్గాల మధ్య పరస్పర ఆరోపణలు కొనసాగుతున్నాయి. ఒకరిపై ఒకరు వ్రాతపూర్వక ఫిర్యాదులు చేసుకోవడంతో వ్యవహారం జిల్లా అధికారుల దృష్టికి వెళ్లింది. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద వచ్చిన సుమారు రూ.7 లక్షలను ఎలాంటి పనులు నిర్వహించకుండా గ్రామపంచాయతీ ఖాతా నుంచి ఇతర ఖాతాలకు మళ్లించారని గ్రామస్తులు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి డీ పీ ఓ, ఎంపీడీఓలకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై పలు వార్తాపత్రికల్లో కథనాలు కూడా వెలువడ్డాయి. ఫిర్యాదుల నేపథ్యంలో స్పందించిన జిల్లా పంచాయతీ అధికారులు గ్రామపంచాయతీలో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి రికార్డులను తనిఖీ చేసినట్లు సమాచారం. అప్పట్లో రికార్డులను సీజ్ చేశారనే ప్రచారం జరిగినప్పటికీ ప్రస్తుతం ఆ రికార్డులు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో లేవని స్థానికులు చెబుతున్నారు.




పంచాయతీ రికార్డులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయి? అధికారుల వద్ద ఉన్నాయా? లేక ఇతర వ్యక్తుల వద్ద ఉన్నాయా? అనే ప్రశ్నలు గ్రామంలో చర్చకు దారితీస్తున్నాయి. గతంలో జరిగిన తప్పులను సవరించేందుకు రికార్డులను తీసుకెళ్లారని ప్రస్తుత పాలకవర్గం ఆరోపిస్తోంది. మరోవైపు, అక్రమాలపై విచారణ పూర్తి చేసి నివేదికను కలెక్టర్‌కు సమర్పించినట్లు జిల్లా పంచాయతీ అధికారులు చెబుతున్నప్పటికీ, ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తుది నిర్ణయం కలెక్టర్ తీసుకుంటారని అధికారులు పేర్కొంటున్నారు. గ్రామ ప్రజలు మాత్రం మునిదేవునిపల్లి గ్రామపంచాయతీ రికార్డుల వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, రికార్డులు ఎక్కడ ఉన్నాయో బహిర్గతం చేయాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రైసింగ్ మెడోస్ వెంచర్ అక్రమ నిర్మాణాలపై అధికారులు నిశ్శబ్దం.

**వ్యవసాయదారులకు దారులు మూసిన వెంచర్.**

**నోటీసులకే పరిమితమైన పంచాయతీ కార్యదర్శి.**

**చర్యలు శూన్యం.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ శివారులో రైసింగ్ మెడోస్ వెంచర్ లో గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేకుండా చుట్టు ప్రహరీ గోడలు నిర్మించి ప్రధాన ద్వారం వద్ద ఆర్చులు ఏర్పాటు చేసి గేట్లు బిగించి చుట్టుపక్కల రైతులకు పొలాలకు వెళ్లేందుకు రోడ్లు మూసివేశారు గతంలో అధికారులకు విన్నవించుకున్న ఇప్పటివరకు రైతులు పొలాలకు వెళ్లేందుకు రహదారులు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారు.

**జిల్లా అధికారులు ఆదేశించిన చర్యలు శూన్యం**

రైతులకు దారి లేకుండా ప్రహరీ గోడలు నక్ష బాటలు, నీటిపారుదల కాలువలు పూడ్చివేత వెంచర్ నిర్వాహకులు నక్ష బాటలను, నీటిపారుదల కాలువలను పూడ్చివేసి నిర్మాణాలు చేపట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఎఫ్టీఎల్ పరిధిలో రోడ్లు, భవనాలు నిర్మించారని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహం అడ్డంకులు ఏర్పడి పంటలకు నష్టం వాటిల్లిన సందర్భాలు కూడా ఉన్నాయని రైతులు వాపోతున్నారు.

**కలెక్టర్ ఆదేశాలు అమలు శూన్యం**

ఆరు నెలల క్రితం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా, రెవెన్యూ, గ్రామపంచాయతీ, డిటిసిపి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. జనవరి 20న డిటిసిపి జిల్లా అధికారి, మండల రెవెన్యూ, పంచాయతీ అధికారులు కలిసి పలు వెంచర్లను పరిశీలించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని సూచించినప్పటికీ, ఇప్పటివరకు అమలు కాలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులకు మించి నిర్మాణాలు ప్రారంభ దశలోనే చర్యలు తీసుకుంటే సమస్యలు తీరేవిప్రారంభ అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు నోటీసులకే పరిమితం అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలు పూర్తయ్యాక చర్యలు తీసుకోవడం కంటే, ప్రారంభ దశలోనే కఠిన చర్యలు తీసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని నిపుణులు సూచిస్తున్నారు.

**జిల్లా అధికారులను పంచాయతీ లెక్క చేయరా**

మునిదేవునిపల్లి గ్రామ శివారులోని రైజింగ్ మెక్ డోన్స్ హెల్మెట్స్ వెంచర్ నిర్వాహకులు చుట్టూ రోడ్లు వదలకుండా వ్యవహరిస్తున్నారని, గ్రామపంచాయతీ నోటీసులు జారీ చేసినా మార్పు లేదని సమాచారం. అధికారుల ఆదేశాలు అమలు కాకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.కాలువలు, కుంటలు పూడ్చివేతతో నీటి నిల్వ కాలువలు, కుంటలు పూడ్చివేయడం వల్ల వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, వరద ముప్పు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని, నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరిగేలా చూడాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు.

# పొగాకును వదిలేద్దాం...ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

## -పొగాకు రహిత సమాజ నిర్మాణానికి మన వంతు కృషి చేద్దాం!

## -యువత పొగాకుకు "నో" చెప్పే ధైర్యాన్ని అలవర్చుకోవాలి

## -డాక్టర్ దిగ్గే బాబు








**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 31:** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించబడుతుంది. పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక మరియు పర్యావరణ నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కల్పిం చడం, పొగాకు అలవాట్లను మానేందుకు ప్రోత్సహించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఓ) 1987లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ప్రపంచంలో కోట్లాది మంది పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, గుట్కా, ఖైనీ, జర్దా వంటి పొగాకు ఉత్పత్తులు ఆరోగ్యానికి తీవ్రమైన హానిని కలిగిస్తాయి. పొగాకులో ఉన్న నికోటిన్ అనే వ్యసనకర పదార్థం వ్యక్తిని అలవాటుకు బానిసగా మారుస్తుంది. దీని వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, గుండె జబ్బులు, స్ట్రోక్, శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక ప్రాణాంతక సమస్యలు తలెత్తుతాయి. పొగాకు వినియోగించే వ్యక్తులే కాకుండా, వారి చుట్టూ ఉన్నవారు కూడా దాని ప్రభావానికి గురవుతారు. దీనిని పరోక్ష ధూమపానం అంటారు. ధూమపానం చేసే వ్యక్తి విడుదల చేసే పొగను పీల్చడం వల్ల కుటుంబ సభ్యులు, ముఖ్యంగా చిన్న పిల్లలు మరియు గర్భిణీలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. అందుకే పొగాకు వినియోగం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సామాజిక సమస్యగా కూడా పరిగణించబడుతోంది. పొగాకు కారణంగా ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆరోగ్యపరమైన నష్టాలతో పాటు కుటుంబాలపై ఆర్థిక భారం కూడా పెరుగుతోంది. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తమ ఆదాయంలో గణనీయమైన భాగాన్ని పొగాకు ఉత్పత్తుల కోసం ఖర్చు చేయడం వల్ల వారి జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. పొగాకు సాగు మరియు ఉత్పత్తుల తయారీ ప్రక్రియలు పర్యావరణంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. అడవుల నరికివేత, నేల సారవంతత తగ్గడం, నీటి కాలుష్యం, ప్లాస్టిక్ మరియు సిగరెట్ బట్ల వ్యర్థాలు పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయి. అందువల్ల పొగాకు వ్యతిరేక పోరాటం ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుంది. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు, విద్యాసంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ముఖ్యంగా యువత పొగాకు అలవాట్లకు దూరంగా ఉండేలా ప్రోత్సహిస్తాయి. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రీడలు, వ్యాయామం మరియు మంచి అలవాట్ల ద్వారా పొగాకు వంటి వ్యసనాల నుండి దూరంగా ఉండవచ్చని సందేశాన్ని అందిస్తాయి. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒక సంకల్పం చేయాలి. పొగాకు ఉత్పత్తులను వినియోగించకూడదు, ఇప్పటికే అలవాటు ఉన్నవారు దానిని మానేందుకు ప్రయత్నించాలి. కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా పొగాకు వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేయాలి. పొగాకు తాత్కాలిక ఆనందాన్ని ఇవ్వొచ్చు... కానీ శాశ్వతంగా ఆరోగ్యాన్ని దూరం చేస్తుంది. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం పొగాకుకు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత.

**యువత పొగాకుకు "నో" చెప్పే ధైర్యాన్ని అలవర్చుకోవాలి ,** ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, ఆనందంగా జీవిద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు అన్నారు. ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడుతూ..నేటి విద్యార్థులే రేపటి దేశ భాగ్యవిధాతలు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంటుంది. అయితే నేడు చాలామంది యువకులు సరదాగా లేదా స్నేహితుల ప్రభావంతో పొగాకు, సిగరెట్, గుట్కా వంటి వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. మొదట సరదాగా ప్రారంభమైన ఈ అలవాట్లు క్రమంగా ప్రాణాంతక వ్యసనాలుగా మారి వారి ఆరోగ్యాన్ని, భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయి. పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు వంటి అనేక తీవ్రమైన అనారోగ్య సమస్యలు వస్తాయి. ఒక సిగరెట్ పొగతోనే మన అమూల్యమైన జీవితకాలం తగ్గిపోతుంది. అంతేకాకుండా ఈ వ్యసనాలు వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబ సంతోషాన్ని, ఆర్థిక స్థితిని కూడా ప్రభావితం చేస్తాయి. స్నేహితుల ఒత్తిడికో, స్టైల్ కోసమో లేదా తాత్కాలిక ఆనందం కోసం ఈ చెడు అలవాట్లకు బానిస కావద్దు. జీవితంలో ఒత్తిడి లేదా సమస్యలు ఎదురైనప్పుడు పొగాకు వైపు కాకుండా చదువు, క్రీడలు, సంగీతం, కళలు మరియు ఇతర సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ పొగాకు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఎంచుకోవాలని పిలుపునిస్తున్నాను.

## నూతన వస్త్ర ధారణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి.



**కల్హ్ ర్. 31.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉప అధ్యక్షులు ప్రభు గౌడ్ కూతురి నూతన వస్త్రాదరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ బిమాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్,మాజీ అధ్యక్షులు నారాయణరావు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఘని , సర్పంచ్ సాయి గోండ మాసంపల్లి. మాజీ సర్పంచులు. లచ్చవ్వ. బాలయ్య., శ్యామ్, కృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ. టీ సంగప్ప,నాయకులు నారాయణ, సాయిలు, నరసింహ. వడ్ల శ్రీనివాస్. పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహారాణి అహాల్యాబాయ్ హోల్ కెరీ 301 జన్మదిన వేడుకలు



**జహీరాబాద్, మే 31(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలో ఆత్మనిర్బార్ మహిళా యోజన జహీరాబాద్ నిర్వాహకులు విశ్వ మాంగళ్య మహాసభ సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ హాస్బి పూర్ణిమ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణ మహిళల ఆధ్వర్యంలో అహల్యబాయ్ యొక్క జీవిత చరిత్ర గుర్తుచేస్తూ మహిళలందరికీ సమక్షంలో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పూర్ణిమ మాట్లాడుతూ మహిళలందరికీ ఉత్తేజపరుస్తూ ఉపన్యాసించడం జరిగింది. అహల్య భాయ్ ఆశయం తోప్రతి ఒక్క మహిళకి ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుత అని ఆత్మ నిర్భర్ సభ్యులను తెలియపరుస్తూ మరాఠాలు పాలించిన మాల్వ సామ్రాజ్యం వోల్కేరి వంశరాణి రాజామాత అహల్యా బాయ్ మహారాష్ట్రలోని అమ్మదానగర్ చెందిన చొండి గ్రామంలో జన్మించారు. ఆమె తన పరిపాలన కాలంలో హిందూ మాత కార్యక్రమాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పేరు పొందారు. అహల్య భాయ్ భర్త ఖండేరావు హోలికేరి 1754లో కుబేర్ యుద్ధంలో మరణించారు. 12 సంవత్సరాల తర్వాత ఆమె మామ అయిన మల్కారావు హోల్ కేరి మరణించారు. అయినా పట్టు వదలకుండా ఒక సంవత్సరం గడిచిన తర్వాత ఆమె మాల్వే రాజ్యానికి మహారాణి గా సింహాసనాన్ని అధిష్టించారు ఆమె రాజ్యాన్ని దగ్గులను ప్రఖ్యాత దోపిడీదారులను నుంచి ఆమె రక్షించే ప్రయత్నాలు చేశారు. ఆమె ఉత్సవ వాతావరణంలో సైన్యానికి నాయకత్వం వహించారు. అలాగే ముందుకు సాగుతూ ప్రతి ఒక్క మహిళ ఆదర్శవంతంగా తయారు కావాలనిపూర్ణిమ గుర్తు చేశారు.

## కొన్ని గంటల వ్యవధిలో తండ్రీకొడుకులు మృతి. విషాదం మార్డి గ్రామంలో సంఘటన.




**కల్హే ర్. 31.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మండలం లోని మార్డి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గంటల వ్యవధిలోనే తండ్రి, కొడుకు కన్నుమూశారు. కొడుకు ఆసుపత్రిలో ఉండడంతో మనోవేదనకు గురైన బొమ్మల పోచయ్య శనివారం సాయంత్రం మృతి చెందారు. కాగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన కుమారుడు రాజు తండ్రి మరణించిన కొన్ని గంటలకే మృతిచెందాడు. ఒకేరోజు ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర శోకంలో మునిగింది. శవాలకు చూడడానికి వచ్చిన ప్రజలు తండ్రి కొడుకుల అనుబంధాన్ని చూసి ఒకేరోజు మన్నించడం చాలా అరుదు తండ్రి ప్రేమకు గొప్ప నిదర్శమని తండ్రి కొడుకుల అనుబంధం ఏంటో తెలియజెప్పి వీరి మరణం. గ్రామస్తులకు శోకసముద్రంతో అంతిమయాత్ర నిర్వహించడం జరిగింది.

## అగ్ని వీర్ ఆర్మీకి ఎంపికైన జెమ్లా తండా యువకుడు. డి. సుభాష్



**కల్హే ర్. 31.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని నారా యణ ఖేడ్ నియో జకవ ర్గం మండల కేంద్రం లోని కల్హేర్ మండల పరిధి లోని జెమ్లా తండా కు చెందిన డి.సు భాష్ భారత ఆర్మీకి ఎంపికయ్యారు. ఇటీవల విడుదలైన అగ్ని వీర్ ఫలితా ల్లో ఆయన అగ్నివీర్ జనరల్ డ్యూటీ (జీడీ) ఉద్యోగానికి ఎంపికైనట్లు తండావాసులు తెలిపారు. సంయుక్త మండల ఆయన సిర్గాపూర్ కలిహేరు నుంచి తరచుగా దేశ సేవ కొరకు చాలామంది యువకులు భారతదేశ సైనికం ఎంపిక కావడం జరుగుతుంది ప్రతి యువకుడు నేను నా దేశం అనే భావంతో దేశసేవ చేయడానికి ముందుకు రావాలి. తండాకు చెందిన యువకుడు దేశ సేవకు ఎంపికవ్వడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ సుభాష్ను.

# త్యాగాల పునాదులు మావి.. అబద్ధాల చరిత్ర మీది

-నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచారు..-ఆరు గ్యారెంటీ ల పేరుతో అరచేతిలో స్వర్గం చూపించారు.. -సిఎస్ఆర్ నిధులు స్థానికంగా ఖర్చు పెట్టకపోతే ప్రజా ఉద్యమం..-రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో పటాన్ చెరు లో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేస్తాము..రాబోయే బల్దియా ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తాం 9 డివిజన్ లో క్లీన్ స్వీప్ చేస్తాము..ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటున్నాం..ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎగిరేది గులాబీ జెండానే..పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఫైర్..ప్రజా పాలన గాలికి పర్సంటేజీల పాలన చేతికి..డిజిటల్ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలి..ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్..పటాన్ చెరు లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం..గులాబీమయమైన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్..







**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ అబద్ధాల పునాదులపై పాలన కొనసాగిస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి. సంక్షేమంలో దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దితే నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇండ్ల కూల్చివేతలు.. రైతుల రోదనలు.. నిరుద్యోగుల ఆక్రంద నలు.. హామీల ఎగవేతలతో పాలన కొన సాగిస్తున్నారని విమర్శించారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి కేసిఆర్ కు గిఫ్ట్ గా అందిస్తామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో నిర్వహిం చబోతున్నట్లు తెలిపారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు అంశంపై బూత్ లెవెల్ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇంచార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు పటాన్ చెరు నియోజకవర్గంలో గులాబీ జెండాను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ద కాలం పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి.. సంక్షేమంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ గర్వపడేలా పార్టీని పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య కార్యకర్తలు సమన్వయకర్తలుగా పని చేశారని తెలిపారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారిని తమ కుటుంబ సభ్యులుగా చూసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. మూడు సార్లు పటాన్ చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడంతో పాటు ప్రతి ఎన్నికల్లోను గులాబీ జెండా ను రెపరెపలాడించడామని అన్నారు. ప్రతి గెలుపులో కార్యకర్తల కష్టం మరువలేనిదని అన్నారు. వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలు ఒకసారి నిర్వహించుకునే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. పార్టీ నిర్దేశించిన లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న బల్దియా ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని సూచించారు. ఇటీవల జరిగిన ఐదు మున్సిపాలిటీలో క్లీన్ స్వీప్ చేసిన విధంగానే.. 9 డివిజన్ లోనూ బిఆర్ఎస్ అభ్యర్థులే ఘన విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఇండ్ల కూల్చివేతలు.. రైతుల రోదనలు.. నిరుద్యోగుల ఆక్రందనలు..ఇదా మీ ఇందిరమ్మ పాలన..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పటాన్ చెరు నియోజకవర్గంలోని నిరుపేదలకు కాలరాత్రులు ప్రారంభమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదోడి గుడిసెల పైకి బుల్డోజర్ ను పంపిస్తూ వారి జీవితాలను ఆగమాగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చి నేడు వాటిని అమలు చేయకుండా అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. కేవలం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజలు విసిగిపోయారని.. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తిరిగి కెసిఆర్ నాయ కత్వాన్ని బల పరి చేందుకు ప్రజ లు సిద్ధమయ్యారని తెలిపారు. ఇది రమ్మ పాలన పేరు తో ప్రజలను అష్ట కష్టాలకు గురి చేస్తు న్నారని దుయ్యబ ట్టారు.



పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో ని వివిధ పరిశ్రమల ద్వారా అందిస్తున్న సి ఎస్ ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పను లకు కేటాయించాలని.. లేనిపక్షంలో వేలా ది మందితో కలిసి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులోనూ స్థానికులకు 10 శాతం కోట ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. బిఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు నియో జకవర్గ ఇంచార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లా డుతూ.. పటాన్ చెరు నియోజకవర్గం అంటేనే బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని రికార్డు స్థాయిలో పటాన్ చెరు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అతిత్వరలో మరోసారి డిజిటల్ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. బూత్ స్థాయి నుండి సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్య క్రమం లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ , భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

# అనుమతులను ఉల్లంఘించి అక్రమ నల్లమట్టి తవ్వకాలు





**పొలాలకు వెళ్లే మట్టి వ్యాపారాలకా.**

**రాత్రి వేళలో మట్టి తరలింపులకు అనుమతులు ఎక్కడ**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంలోని కొండాపూర్ పెద్ద చెరువు నుంచి నల్లమట్టి తరలింపు వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. రైతుల పొలాలకు చేరాల్సిన నల్లమట్టిని వ్యాపార అవసరాల కోసం ఇటుక బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతుల పేరుతో జరుగుతున్న ఈ వ్యవహారంలో స్థానిక నాయకులు, వ్యాపారస్తులకు అవకాశం లేకుండా బయటి ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. వివరాల్లోకి వెళితే, కొండాపూర్ పెద్ద చెరువు సర్వే నంబర్ 536లో సుమారు 153 ఎకరాల విస్తీర్ణం ఉంది. చెరువులో నీరు లేని సమయంలో పూడికతీత చేపట్టి రైతుల పొలాలకు సారవంతమైన నల్లమట్టిని తరలించడం సాధారణంగా జరుగుతుంది. ప్రస్తుతం స్థానికేతర వ్యాపారులు జిల్లా కలక్టర్ అనుమతులతో పాటు ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ శాఖల నుంచి అనుమ తులు పొందినట్లు చెబుతూ భారీగా మట్టిని తరలిస్తున్నారని సమాచారం.

**నిబంధనలు పాటిస్తున్నారా.**

మైనింగ్ నిబంధనల ప్రకారం చెరువులో గరిష్టంగా ఒకటిన్నర మీటర్ లోతు వరకు మాత్రమే పూడికతీత చేపట్టాలి. ప్రతి టిప్పర్‌కు వెయ్‌బ్రిడ్జ్‌లో బరువు నమోదు చేయాలి. రోడ్ల సామర్థ్యానికి మించి లోడుతో వాహనాలు నడపకూడదు. మట్టి ఎక్కడికి తరలిస్తున్నారనే వివరాలు కూడా స్పష్టంగా నమోదు చేయాలి. క్షేత్రస్థాయిలో ఈ నిబంధనలు పూర్తిగా అమలవుతున్నాయా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు తరచూ పర్యవేక్షించి అనుమతుల మేరకే పూడికతీత జరుగుతోందా అనే విషయాన్ని నిర్ధారించాలని ప్రజలు కోరుతున్నారు.

**నాడు వ్యతిరేకం... నేడు తీర్మానం..!**

గతంలో అనుమతులు లేకుండా నల్లమట్టి తరలింపును తీవ్రంగా వ్యతిరేకించిన కొందరు స్థానిక నాయకులే ఇప్పుడు గ్రామ పంచాయతీ తీర్మానాల ద్వారా మద్దతు తెలుపుతున్నారని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. నాడు అడ్డుకున్న నాయకులు నేడు అనుమతులకు మద్దతు ఇవ్వడం వెనుక రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

**స్థానికులకు అవకాశం ఎందుకు లేదు..**

మండలానికి చెందిన నాయకులు, వ్యాపారస్తులకు అవకాశం కల్పించి ఉంటే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేవని పలువురు అభిప్రాయపడుతున్నారు. బయటి ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం వెనుక కారణాలేమిటని ప్రశ్నిస్తున్నారు. స్థానికుల ప్రయోజనాల కంటే వ్యాపార ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**సంబంధిత అధికారులు స్పందించాలి**

చెరువు పూడికతీత పేరుతో జరుగుతున్న మట్టి తరలింపు పూర్తిగా నిబంధనల ప్రకాంమే సాగుతోందా, చెరువు నిర్మాణానికి ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారా, రోడ్లు దెబ్బతినకుండా పర్యవేక్షిస్తున్నారా అనే అంశాలపై సంబంధిత శాఖల అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. రైతులకు ఉపయోగపడాల్సిన నల్లమట్టి 'నల్ల బంగారం'గా మారి వ్యాపార వస్తువుగా మారిందా.. లేక ప్రభుత్వ అనుమతులతోనే పారదర్శకంగా తరలిస్తున్నారా.. అనే ప్రశ్నలకు అధికారుల సమాధానం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## కల్హేర్ మండలంలోని వ్యవసాయ శాఖ క్లస్టర్ విస్తరణ అధికారులు బదిలీ. ఏ డి ఏ. నూతన్ కుమార్.



**కల్హ ర్. 31.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండల పరిధిలోని కల్హేర్, బీబీపేట్, కృష్ణాపూర్ క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవో) బదిలీ అయ్యారు. కల్హేర్లో విధులు నిర్వహిస్తున్న సంతోషమ్మను నారాయణఖేడు, క్రిష్టాపూర్ ఏఈవో క్రిష్ణవేణిని కల్హేరు, న్యాల్కల్ మండలం హద్నూర్లో ఉన్న సాయిలును కిష్టాపూర్కు బదిలీ చేశారు. కంగి మండలం బోర్గిలో పనిచేస్తున్న నాగేందరన్ను బీబీపేట్ బదిలీ అయ్యారు. వీరంతా త్వరలో విధుల్లో చేరనున్నారు. స్థానిక వ్యవసాయదారులకు సకాలంలో అన్ని రకాల సేవలు అందిం చడానికి వ్యవసాయ విస్తరణ అధికారులు సహాయ సహకారాలు తీసుకోగలరని వ్యవసాయ శాఖ అధికారి నూతన కుమార్ తెలిపారు.

## అల్గోల్ బైపాస్‌లో వెలగని హైమాస్ట్ లైట్లు






**జహీరాబాద్, మే 31(ప్రజా జ్యోతి న్యూస్)** 65వ నంబర్ జాతీయ రహదారి పై పట్టణ పురపాలక పరిధిలోని అల్గోల్ బైపాస్ క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు పనిచేయక పోవడంతో రాత్రి వేళల్లో ప్రాంత మంతా చీకటిగా మారుతోంది. జాతీయ రహ దారి పై కీలక కూడలిగా ఉన్న ఈ ప్రాంతంలో తగినం త వెలుతురు లేకపోవడం తో వాహన దారులు, ప్రయాణికులు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. అల్గోల్ బైపాస్ క్రాస్‌రోడ్డు వద్ద నిత్యం భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, లైట్లు వెలగక పోవడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో పలు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం సంభవించిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. ప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు పనిచేయక పోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు. సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖలు స్పందించి హైమాస్ట్ లైట్లను మరమ్మతు చేసి రాత్రి వేళల్లో తగిన వెలుతురు కల్పించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ జెండా ఆవిష్కరణ



**జహీరాబాద్, మే 31(ప్రజా జ్యోతి న్యూస్)** ఆదివారం జహీరాబాద్ మండలంలోని రాయిపల్లి-(డి) గ్రామంలో కాంగ్రెస్ సేవాదళ్ అధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కారిక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా. వారు మట్లాడుతూ కాంగ్రెస్ సేవా దళ్ యొక్క క్రమశిక్షణ కలిగిన శక్తి అని అన్నారు. పార్టీ కార్యకర్తలు, యువతలో క్రమశిక్షణ, ఐక్యత, సేవా స్ఫూర్తిని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. కార్యక్రమంలో, కాంగ్రెస్ సేవా దళ్ జెండాను ఆవిష్కరించిన అనంతరం గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేయిశీచడం జరిగింది. కార్యకర్తలు స్థానిక సమస్యలపై చర్చించి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వినియోగించు కోవాలని లిగౌరవ ముఖ్య మంత్రి గారు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోరకు ఎంతగానో క్రుషి చేస్తున్నారనీ అన్నారు. ఈ కారిక్రమంలో సేవాదళ్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ శకుంతల, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మధు, సేవాదళ్ సంగారెడ్డి జిల్లా ఇంచార్జి వాజీద్ పాషా, సేవాదళ్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, గ్రామ మాజి సర్పంచ్ సురేష్, నాయకులు అలెక్సాండర్, మౌలానా, పెంటప్ప, చిన్న, పాపయ్య, మల్లన్న పటేల్, కాలప్ప, అశోక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్. పి సంజీవరెడ్డి



**కల్హ ర్. 31.మే. ప్రజా జ్యోతి**సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజ కవర్గం శాసన సభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి నూతన గృహప్రవేశ ప్రారం భోత్సవం లో పాల్గొనడం జరిగింది. కల్హేర్ మండల పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో మంజుల-విఠల్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి లేని వారికి కచ్చితంగా కేంద్రంలో నిర్మాణం కొరకు స్థానిక పంచాయతీ సెక్రెటరీ గాని ప్రభుత్వ అధికారాలతో కలిసి ఇంటి నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశం ప్రతి ఒక్కరికి పక్కా గృహం ఉండాలని ఉద్దేశంతోనే ఇంద్రమ్మ ఇండ్ల ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రవేశపెట్టిన జరిగిందని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది